www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం, 13 డిసెంబర్ 2023 పేజీలు : 10



2లో

# భద్రాద్రిలో అధ్యయనోత్సవాలు

22న తెప్పోత్సవం, 23న ఉత్తర ద్వార దర్శనం సమీక్షా సమావేశంలో కలెక్టర్ ప్రియాంక




# ఉచితాల రాజకీయం సముచితమా !

2లో..

ఒక వైపు పేదరికం, అసమానతలు, నిరుద్యోగం,ఆకలి,తగ్గుతున్నఆదాయం, పెరుగుతున్న ధరలు, అప్పులు, లాంటి సమస్యల తో సామాన్య పౌరుల జీవితం భారంగా మారుతుంటే, మరో వైపు రాజకీయ పార్టీ ల విచ్చల వీడి తనం తో హద్దులు లేని అధికార దాహనికి, అవినీతి దోపిడి,ల తో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నం అవుతుంది. మనదొక ప్రజాస్వామ్య దేశం 140 కోట్ల జనబా లో ఎవరికి ఏది ఉచితంగా ఇవ్వాలో , ఇవ్వ కూడదో అనే మీ మాన్సా లో రాజకీయం కొట్టు మిట్టాడుతుంది. సరైన కుల మత గణన లేదు,నిరుద్యోగం తో ముడిపడిన పేదరికంతో యువత. ఈ పరిస్తితులను ఆసరాగా చేసుకుని రాజకీయ నాయకులు ప్రజలను ఆశ జీవులుగా మార్చి, అధికారం ఇస్తే ఫలానా , ఫలానా,ఉచితంగా ఇస్తాం అనే వాగ్ధానలు చేస్తున్నారు.యువత కు ఉద్యోగాల గాలం ,రైతులకు ఒక పథకం, మహిళలకు ఒక పథకం, వృద్ధులకు ఒక పథకం, అలా అన్నీ రంగాలను పథకాల పేరిట ప్రభావితం చేస్తూ ఓటు బ్యాంకు తయారు చేసుకుని అధికారాన్ని పదిల పర్చుకోవాలనే తహ తహ తప్ప మరేం లేధు.ప్రకటించిన పథకాలకు సరిపడా డబ్బులు ఎలా వస్తాయి అనే ప్రశ్న కు ఏవో కుంటి సాకుల తో సర్ది చెప్పడం. ఈ ఉచితాల హామీలు ఏ ఒక్క పార్టీ తో మొదలయిని కావు, దేశం లోని అన్నీరాజకీయ పార్టీ లు ఈ ఉచితాల మీదే ఆధార పడ్డాయి. ఏకంగా ప్రధాన మంత్రి కూడ పదిహేను లక్షల రూపాయలు బ్యాంకు లో జమ చేస్తామని,ప్రతి యేటా 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి,అధికారం లోకి వచ్చాక జరిగింది,వేరేగా చెప్పాల్సిన పని లేధు. ఉచితాలు ఎందుకు ఇవ్వాలి, దానికి అర్హులు ఎవరు అనే ప్రశ్న కు జవాబు దొరకడం కష్టం.

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), అక్షరం న్యూస్



# ఫ్లోరింగ్ ఇలా... నడిచేదేలా...!

హనుమకొండ/భీమదేవరపల్లి/అక్షరం న్యూస్: ఆదర్శ విద్యాలయంగా పేరు సంపాదించిన ఆదర్శ పాఠశాల నేడు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. అరకొర సౌకర్యాల మధ్య విద్యార్థులు చదువులు సాగిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధన సాగాల్సి ఉండగా భయానక పరిస్థితుల్లో కొనసాగుతుంది. గ్రామీణ ప్రాంత మిగతా2 లో..

సమస్యల వలయంలో ఆదర్శ పాఠశాల

అవస్థల్లో విద్యార్థులు

పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

# నా గెలుపు లక్షలాది మంది ఆకాంక్ష..

- కొత్తగూడెం ఎమ్మెల్యే.కూనంనేని
- ఖమ్మంలో భారీ విజయోత్సవ ర్యాలీ
- ఎంబి గార్డెన్‌లో విజయోత్సవ సభ..
- కమ్యూనిస్టులు ప్రశ్నించేందుకు అసెంబ్లీలో ఉండాలి

2లో.

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన లక్షలాదిమంది ఉద్యమ పార్టీ తరఫున తాను గెలవాలని కోరుకున్నారని అన్నారు. చట్ట సభలో సమస్యలపై వారి గొంతు గా వినిపిస్తానన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలో కూనంనేని సాంబశివరావు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎంబి గార్డెన్ లో అభినందన సభ ఏర్పాటు చేశారు. శ్రీ శ్రీ సర్కిల్ నుంచి ప్రారంభమైన మోటార్ సైకిల్ ర్యాలీ రోటరీ నగర్ ఇల్లందు క్రాస్ రోడ్ జడ్పీ సెంటర్ మయూరి సెంటర్ బైపాస్ రోడ్డు మీదగా ఎంబి గార్డెన్ కి చేరుకుంది.





తీర్థం పేరిట నోట్లో యాసిడ్ పోసి..

11 మందిని హతమార్చిన

# నాగర్ కర్నూల్ నరహంతకుడు

- అరెస్టు చేసిన పోలీసులు

2లో..



# భద్రాద్రిలో అధ్యయనోత్సవాలు..

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / అక్షరం న్యూస్ :** ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సెక్టార్లకు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22వ తేదీ సాయంత్రం తెప్పోత్సవం, 23వ తేదీ ఉదయం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు వీక్షణకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులు సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. గోదావరి లోతును తెలియజేయు విధంగా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. 22వ తేదీన నది ఒలాంట్లో బాణాసంచాలు కాల్చటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. భద్రాచలం విచ్చేయు భక్తులకు స్వామివారి ప్రసాదాలు అందించడానికి వీలుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ నెల 18వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. దేవస్థానం, స్నానాల ఘాట్ వంతెన, కరకట్టలను విద్యుద్దీ కరణ చేయాలని చెప్పారు. మొత్తం మండపాన్ని 7 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్ కు బారి కేడింగ్ చేయాలని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తులకు సమాచారం అందించేందుకు ప్రధాన కూడళ్లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 22, 23 రెండు రోజులు అత్యంత ముఖ్యమైన రోజులని అధికారులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సురక్షిత మంచినీరు, ఆహార పదార్థాలను తనిఖీ చేయాలని మిషన్ భగీరథ, పౌరసరఫరాలు, ఆహార తనిఖీ అధికారులను ఆదేశించారు. తెప్పలోనికి. అనుమతించే వ్యక్తులకు పాసులు జారీ చేయాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని డిపిఓకు సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో భక్తులకు సురక్షిత మంచినీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, మంచినీటి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. లాంచ్ యొక్క పటిష్టతను తనిఖీ చేసి ఇరిగేషన్ అధికారులు ధ్రువీకరణ నివేదిక అందచేయాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పర్ణశాలకు కూడా అదుపు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రాచలం బస్టాండ్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని చెప్పారు. బస్టాండ్ పరిశుభ్రంగా ఉంచాలని అదనపు సిబ్బంది ఏర్పాటు ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు తగినన్ని మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. దేవాలయ పరిసరాల్లో ఆరు అత్యవసర వైద్య చికిత్సా కేంద్రాలు ఏర్పాటుతో పాటు 25 మంది డాక్టర్లు, 85 మంది పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర సేవలకు బెడ్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. 22, 23 తేదీల్లో మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. సమీప రాష్ట్రంలో జిల్లాకు సరిహద్దునున్న ప్రాంతంలో. మద్యం అమ్మకాలు నిలుపుదలకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే 22, 23 తేదీల్లో మాంసపు విక్రయాలు నిలుపుదల చేయాలని చెప్పారు. పార్కింగ్, ట్రాఫిక్ ఆంక్షలు ఆర్టీవో, పోలీసులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. విద్యుత్ సమస్య వస్తే తక్షణమే సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. హెటల్స్ లో తిను బండారాలను తనకి చేయాలని, అధిక ధరలకు విక్రయించకుండా ధరలు నిర్ణయించాలని చెప్పారు.

ఈ సమావేశంలో ఐటిడిఎ పి ఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, దేవస్థానం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం, దేవస్థానం, తెప్పోత్సవం జరుగు ప్రాంతాలను పరిశీలించారు. చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండపంలో భక్తులు తిలకించేందుకు ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేయాలని చెప్పారు.

## ఫ్లోరింగ్ ఇలా... నడిచేదేలా...!

(మొదటి పేజీ తరువాయి)



విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని సదాశయంతో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ఆదర్శ పాఠశాలను ప్రారంభించారు. పాలకులు, విద్యా శాఖ అధికారుల చిన్నచూపుతో మధ్యతరగతి, నిరుపేద విద్యార్థులను నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారు. ఆదర్శ పాఠశాలలోని సమస్యల పట్ల కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో మొదలైన ఆదర్శ పాఠశాల...నేడు అధ్వాన్న దిశగా పయనమవుతున్నాయి. విద్యార్థులు నాణ్యమైన చదువుతో పాటు శారీరకంగా ధృఢంగా ఉండాలనే ఉద్దేశ్యంతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించి అందజేస్తోంది.అయితే నాణ్యమైన విద్యను ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బుద్ధులు నేర్పుతూ అందుకు కావలసిన సదుపాయాలను ప్రభుత్వమే కల్పిస్తుంది. అయితే ఇదంతా ఒక పక్క అయితే విద్యార్థులు చదువును నేర్చుకునే పాఠశాలలు మాత్రం అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నాయి. ముల్కనూర్ ఆదర్శ పాఠశాల అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో పలుమార్లు అధికారులకు సమస్యలను విన్నవించినా అరకొర పనులతో సరిపెడుతున్నారు, తప్ప పూర్తి సమస్యల పరిష్కారం మాత్రం జరగడం లేదంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రస్తుత పరిస్థితి ఇది...**

ఏళ్ల క్రితం విద్యార్థుల కోసం నిర్మించిన ఆదర్శ పాఠశాల నేడు ఫ్లోరింగ్ కుంగిపోయి అధ్వాన స్థితికి చేరుకుంది. కిటికీలు, తలుపులు పూర్తిగా చెదలుతో విరిగిపోయాయి. దీంతో విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. కుంగిపోయిన ఫ్లోరింగ్ తో పాఠశాల మొత్తం రంధ్రాలు ఏర్పడి విష సర్పాలు సైతం సంచరిస్తున్నాయి. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. విష సర్పాలు ప్రయోగశాల, లైబ్రరీ గదులలో సంచరిస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కుంగిపోయిన ఫ్లోరింగ్ పై నడవలేక విద్యార్థులు కిందపడి గాయాల పాలైన సందర్భాలు లేకపోలేదు. పాఠశాలలో రంధ్రాల నుండి ఏ సమయంలో ఏం వస్తుందో అర్థం కాని పరిస్థితుల్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తూ చదువుకుంటున్నారు. అధ్వానంగా ఉన్న పాఠశాలకు విద్యార్థులను పంపించాలంటే తల్లిదండ్రులు సైతం ఆలోచిస్తున్నారు. తమ పిల్లలకు ఏదైనా జరగకూడనిది జరుగుతుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పలుమార్లు విన్నవించిన పట్టించుకోని విద్యాధికారులు..!**

ఆదర్శ పాఠశాలలోని సమస్యలపై పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, అధ్యాపక బృందం పలుమార్లు గత పాలకులకు, విద్యాధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో విరిగిన కిటికీలను, తలుపులను అధ్యాపక బృందం, ఎస్ఎంసి కమిటీ సభ్యులు చందాల రూపంలో వేసుకొని మరమ్మతులు చేయిస్తున్నారు. ఈ పాఠశాలను నిర్మించిన స్థలంలో గతంలో కుంట ఉండటం వల్లనే ఇలా ఫ్లోరింగ్ మొత్తం కుంగిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శ పాఠశాలల మౌలిక వసతుల పై దృష్టి సారించి, విద్యావ్యవస్థను మెరుగుపరుస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశాభావంతో ఉన్నారు. ఆ దిశగా అడుగులు పడతాయో లేదో వేచి చూడాల్సిందే..?

## సఖీ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-12 అక్షరం న్యూస్:** సఖీ సెంటర్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండల కేంద్రం రంగంపల్లిలో గల రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూల్ ఆవరణలో నిర్మిస్తున్న సఖీ సెంటర్ భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. మహిళలపై జరుగుతున్న హింసను నిరోధించేందుకు, బాధిత మహిళలకు అండగా ఉండేందుకు ఉపయోగపడే సఖీ వన్ స్టాప్ సెంటర్ భవనం చుట్టూ ఆవరణ ఆహ్లాదకరంగా ఉండాలని, ప్లాన్ ను పరిశీలించి భవనం పరిసరాలలో ఏర్పాటు చేయవలసిన కాంపౌండ్ వాల్, కిచెన్ రూమ్, భద్రత పరంగా కిటికీలకు గ్రిల్స్, గేట్, డ్రైనేజీ ఏర్పాట్లు, టాయిలెట్స్, మహిళలకు ఆహ్లాదకరంగా అనిపించే పెయింటింగ్స్ గోడలపై ఏర్పాటు చేయాలని తెలిపారు. భద్రతాపరంగా భవన కాంపౌండ్ గోడను ఎత్తుగా నిర్మించి ఇనుపకంచెలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా స్టాఫ్, బాధిత మహిళలకు తోడుగా వచ్చే బంధువులు, సందర్శకులకు భవనం ముందు ప్రాంతంలో సమావేశం ప్రాంగణం ఏర్పాటు చేసి, భవనం బయట ప్రాంగణంలో మరొక టాయిలెట్ ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, పి.ఆర్. – డి. ఈ. శంకరయ్య, సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, పెద్దపల్లి సి.డి.పి.ఓ. కవిత, సూపర్వైజర్ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితం అనుచితం!

(మొదటి పేజీ తరువాయి)

ఉచిత హామీలు మేలు చేసేవి అవుతే వాటి అమలును అందరూ స్వాగతిస్తారు.కానీ అవేక ఎన్నికల నినాదంగా మారిపోయాయి. పైగా ప్రజా ధనం తో చేసిన సంక్షేమ ప్రణాళికలను రాజకీయ పార్టీ లు తమ ఖజానా నుంచి చేసినట్టు గా పోటీ పడి మరీ ప్రచారం చేసుకుని లబ్ది పొందుతారు. వాస్తవానికి వీరు త్యాగాలు చేయడం లేదు, అది వారి బాధ్యత, కానీ పూర్తి విరుద్ధంగా జరుగుతుంది. అధికారం లోకి రావడం కోసం ఉచితాలను ప్రజలకు అలవాటు చేయడం ద్వారా కలిగే పర్యవసానాలతో సమాజం, ప్రజలు, ముఖ్యంగా యువత నిర్వీర్యం అవుతుంది. ఉచిత పథకాల తో దివాళా తీసిన దేశాలు చరిత్ర లో ఎన్నో ఉన్నాయి. దేశం ఏమైపోయినా,భవిష్యత్తులో దేశ ప్రజలు ఏలాంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటారో అనే ఆలోచన లేకుండా సమాజ వినాశనానికి విత్తనాలు నాటుతున్న ఈ ఉచిత హామీల రాజకీయాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.

## తీర్థం పేరిట నోట్లో యాసిడ్ పోసి 11 మందిని హతమార్చిన నాగర్ కర్నూల్ నరహంతకుడు

(మొదటి పేజీ తరువాయి)

నాగర్ కర్నూల్ (అక్షరం న్యూస్): తాంత్రిక పూజలతో గుప్తనిధులు సేకరిస్తానని నమ్మించి 11 మందిని పొట్టన పెట్టుకున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు నిందితుడిని నాగర్ కర్నూల్ లోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన రామటి సత్యనారాయణ గా గుర్తించారు ఈ మేరకు గద్వాల జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ విలేకరుల సమావేశం నిర్వహించి కేసు వివరాలను తెలిపారు. డి ఐ జి మాట్లాడుతూ నిందితుడు గుప్తనిధుల పేరుతో నమ్మించి 11 మందిని కిరాతకంగా హతమార్చాడు తెలంగాణ ఏపీ కర్ణాటకలో ఈ హత్యలు చేశాడు తాంత్రిక పూజలు చేసి గుప్తనిధులు సేకరిస్తానని అమాయకులను నమ్మించేవాడు వారి నుంచి డబ్బు తీసుకోవడంతో పాటు స్థలాలు భూములు రాయించుకునేవాడు ఆ తర్వాత నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి హతమార్చేవాడు వనపర్తి నాగర్ కర్నూల్ కొల్లాపూర్ కల్వకుర్తి కర్ణాటకలోని బలగనూరు ఏపీలోని అనంతపురంలో ఈ హత్యలు చేశాడు తీర్థం పేరుతో నోటిలో యాసిడ్ పోసి చంపేసేవాడు నిందితుడి నుండి కారుతోపాటు మొబైల్ ఫోన్లో సిమ్ కార్డులు విష పదార్థాలు ఎలక్ట్రికల్ డిటోనేటర్లు స్వాధీనం చేసుకున్నామని నిందితురాస్తులపై దర్యాప్తు చేపడతామని డిఐజి తెలిపారు ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఐజి ప్రజలకు సూచించారు.

**హత్యల వివరాలు వెలుగులోకి ఇలా..**

వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకటేష్ హైదరాబాద్ లోని బొల్లారంలో నివసించేవారు నవంబర్లో నగర శివారులో అతను హత్యకు గురయ్యారు. వెంకటేష్ కుటుంబ సభ్యులతో నిందితుడికి కొంతకాలంగా పరిచయం ఉండటంతో అనుమానం వచ్చి అదే నెల 26వ తేదీన నాగర్కర్నూల్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు వెంకటేష్ వద్ద నిందితుడు డబ్బులు తీసుకున్నా అనంతరం క్షుద్ర పూజల పేరుతో హత్య చేసినట్లు గుర్తించారు. ఇదే తరహాలో అనేక హత్యలు చేసినట్లు వెలుగులోకి వచ్చిందని తెలిపారు.

## నా గెలుపు లక్షలాది మంది ఆకాంక్ష...

(మొదటి పేజీ తరువాయి)

ప్రదర్శన మార్గంలో శ్రీశ్రీ జ్యోతిరావు పూలే అంబేద్కర్ నల్లమల గిరిప్రసాద్ విగ్రహాలకు కూనంనేని సాంబశివరావు సిపిఐ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూసి ఎలాగైనా ఈ దుర్మార్గపు పాలన ను ప్రజలు అంతం చేయాలని భావించారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ భావజాలం అధికంగా ఉన్న ప్రాంతంలో ఏకపక్ష విజయం లభించిందన్నారు.సిపిఎం పార్టీ సైతం మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలతో పాటు ముఖ్యంగా కాంగ్రెస్ టిడిపి సిపిఎం తెలంగాణ జన సమితి ప్రజాపంథ పార్టీల కార్యకర్తలు నా గెలుపు కోసం కృషి చేశారన్నారు. ప్రజాప్రతినిధిగా కమ్యూనిస్ట్ పార్టీ శాసనసభ సభ్యునిగా ఎప్పుడు తప్పు చేయనని కూనంనేని స్పష్టం చేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కొత్తగూడెం నుండి గెలుపొందిన కూనంనేని కి పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయనని సత్కరించారు సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు వివిధ సంఘాలు సంస్థలు పూలమాలలు శాలువతో సన్మానించారు. ఈ విజయోత్సవ సభలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వరరావు సిపిఐ జాతీయ సభ్యులు భాగం హేమంతరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాష కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా సహాయ కార్యదర్శి దండి సురేష్ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి ఎర్ర బాబు ఎస్ కె జానీ మియా సిద్దినేని కర్ణ కుమార్ జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్ హనుమంతు రాము ప్రజా సంఘాల నాయకులు దేవరపల్లి వెంకట కృష్ణ, రాగం పుల్లారావు రాజ గౌడ్ బండి ఉపేందర్ గాంధీ పోటు నాగరాజు జంగాలఉపేందర్ శశి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మాజీ ఎమ్మెల్యే చందర్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 12/అక్షరం న్యూస్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తాజా మాజీ సీఎం కెసిఆర్ ని మంగళవారం హైదరాబాదు యశోద ఆసుపత్రిలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ శాసన సభ్యులు కొరుకంటి చందర్ కలిసారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలనీ అకాంక్షించారు.

## ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ సంఘం ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 12 అక్షరం న్యూస్:** పెద్దపల్లి అసెంబ్లీ నియోజికవర్గంలో అత్యధిక మెజారిటితో ఎమ్మెల్యేగా ఎన్నికైన సిహెచ్.విజయరమణారావుని తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర బాధ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు మరియు ఇతర సమస్యల గురించి చర్చించారు ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరామారావు హామి ఇచ్చారు ఈ సన్మాన కార్యక్రమంలో టిజిసిజిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కె.సురేందర్ రెడ్డి యూనివర్సిటి కోఆర్డినేటర్ డా.కె.మల్లారెడ్డి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డా.ఏ.శ్రీనివాస్ పెద్దపల్లి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.లక్ష్మీనర్సయ్య,అధ్యాపకులు.టి రాజయ్య మహిపాల్ రెడ్డి రామకృష్ణ మనోజ్ కుమార్ రవీందర్ రావు పాల్గొన్నారు

## తెలుగు వెలుగు జాతీయ అవార్డు గ్రహీత కొంపెల్లి అంబేద్కర్...




**బచ్చన్నపేట/డిసెంబర్11/అక్షరం న్యూస్:** ప్రపంచాన్నే గడగడ వణికిస్తున్న కరోనా క్లిష్ట పరిస్థితుల్లో జనగామ జిల్లా నర్మెట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామానికి చెందిన కొంపెల్లి అంబేద్కర్ చేసిన వివిధ రకాల సేవలును గుర్తించి తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ వారు జాతీయ అవార్డును అందజేశారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందిని కలిసి వారికి నిత్యవసర సరుకులు, కూరగాయలు, గుడ్లు, పండ్లు, పప్పు దినుసులు, సహాయం చేశానని తెలిపారు. విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వచ్ఛంద సంస్థ వారు ఈ సందర్భంగా అంబేద్కర్ ని సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతు... నా సేవలను తెలుగు వెలుగు సాహితి వేదిక వారు గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేయడం చాలా ఆనందంగా ఉందనీ హర్షం వ్యక్తం చేశారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. పలువురు నాయకులు, గ్రామస్థులు ఆయనను అభినందించారు.

# ఏఐటీయూసీ న్యాయపోరాటం వల్లనే 'సింగరేణి' ఎన్నికలు





**- వాయిదాలు వేయించిన సంఘాలు ఓట్లేలా అడుగుతారు?**

**- ప్రశ్నించిన ఏఐటియుసి నాయకులు.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 12/అక్షరం న్యూస్:** సింగరేణిలో ఏఐటియుసి న్యాయపోరాటం వల్లనే ప్రభుత్వం,యాజమాన్యం ఎన్నికలు నిర్వహిస్తుందని వాయిదాలు వేయించిన సంఘాలు ఓట్లేలా అడుగు తారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కే.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ప్రశ్నించారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జీడీకే 11వ ఇంక్లైన్ లో ప్రి-షిఫ్ట్ మొదలు ఉదయం 9 గంటల వరకు మూడు షిఫ్టుల్లో జరిగిన గేట్ మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడుతూ 2017 అక్టోబర్ 5 న ఆరవసారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు సంవత్సరాలు గడిచినా అటు ప్రభుత్వం ఇటు యజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లుండి వాయిదాల మీద వాయిదాలు వేస్తే ఏఐటియుసి 2022 లో గౌరవ హైకోర్టు కు వెళ్ళి న్యాయపోరాటం చేసి విజయం సాధించడం వల్లనే నేడు ఏడవ సారి సింగరేణిలో ఎన్నికలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. తమ తమ పాయిదా కోసం వాయిదా వేయించిన సంఘాలు ఇప్పుడు కార్మికులను ఓట్లేలా అడుగుతా రని వారు ప్రశ్నించారు.కారుణ్య నియామకాల పేర కాసుల దందా నడిపిన టిబిజికేఎస్,పదేండ్లు గా నిద్ర పోయిన ఐఎన్టీయూసీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆగిపోయిన తమ గడియారాన్ని నడిపే ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శించారు.అధికార పీఠాన్ని చూసి మాత్రమే యూనియన్లు నడిపే వారిని కార్మిక వర్గం నమ్మకూడదని వారు కోరారు. నిరసనలు,నిరాహార దీక్షలు,అవసరమైతే సమ్మెలు చేసైనా హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసి కి మాత్రమే ఉందని వారన్నారు.సింగరేణి లో గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు కూడా పోరాటాలకు,కేసులకు వెనుకాడకుండా నిలిచిన యూనియన్ ఏఐటియుసి అని, ఎల్లవేళలా కార్మికులకు అండదండగా ఉండే జెండా ఏఐటియుసి అని వారు పేర్కొన్నారు. డిసెంబర్ 27 న జరిగే ఎన్నికల్లో నక్షత్రం గుర్తును గుర్తుంచుకొని ఏఐటియుసి ని గెలిపించుకోవాలని వారు కార్మిక వర్గం కు విజ్ఞప్తి చేశారు.ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి ఎం సంపత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ,ఏఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్,గౌతం గోవర్ధన్,బోగ సతీష్ బాబు,దొంత సాయన్న,ఎం.చక్రపాణి,సిద్దమల్ల రాజు,కన్నం లక్ష్మీనారాయణ,చెప్యాల భాస్కర్,గొడిసెల నరేష్, ఆరెల్లి రాజేశ్వరరావు, ఎం.ఏ.గౌస్,శనగల శ్రీనివాస్,కీర్తికుమార్,శశాంక్,కిరణ్,ఏ.వి.ఎస్.ప్రకాష్, రంజిత్, శ్రీను, రమేష్, సూర్య,ఆర్.రాజేశ్వరరావు,బుర్ర భాస్కర్, పడాల కనకరాజ్,ఎర్రగొల్ల చేరాలు,బూడిద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.గేట్ మీటింగ్ ల అనంతరం జీడికే 11 వ ఇంక్లయిన్ కు చెందిన మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ స్టాప్,బదిలీ వర్కర్లు,జనరల్ మజ్దూర్ కార్మికులు దాదాపు 150 మంది దాకా వివిధ సంఘాల నుండి ఏఐటియుసి లో చేరగా వారికి సీతారామయ్య కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.

# కామ్రేడ్ చంద్రావుకు ఘన నివాళి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి కనకయ్య..**

**- ఎవరు అధికారంలో ఉన్న ప్రజల పక్షాన పోరాడుతాం**

**- గోదావరి ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపించాలి.**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు.**

**- ఘనంగా అమరజీవి కామ్రేడ్ బండారు చందర్రావు 38వ వర్ధంతి సభ**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 12/ అక్షరం న్యూస్ : గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించడమే అమరజీవి కామ్రేడ్ బండారు చందర్రావుకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. భద్రాచలం డివిజన్ ఉద్యమ నిర్మాతల్లో ఒకరు అమరజీవి కామ్రేడ్ బండారు చందర్రావు 38వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా బండారు చందర్రావు స్తూపం వద్ద జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆవిష్కరించారు. చందర్ రావు చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జివిస్ శంకర్రావు, బి బి జి తిలక్, ఎం.వి.ఎస్ నారాయణ లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం డివిజన్ లో ఆదివాసీలు, ఇతర శ్రామిక ప్రజల హక్కుల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన ధన్యజీవి కామ్రేడ్ బండారు చందర్రావు అని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో 8సార్లు సిపిఎం గెలుపొందిందని సిపిఎం ప్రజాప్రతినిధులు కృషి ఫలితంగానే మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధికి నోచుకున్నాయని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సిపిఎం ఓడీన, ఓటింగ్ శాతం తగ్గిన కృంగిపోయేది లేదని ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా పోరాటం నిర్వహించడం ద్వారానే ఎర్రజెండాను ముందుకు తీసుకుపోవాలని ఆయన అన్నారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్ లు మాట్లాడుతూ అధికారంలో ఎవరు ఉన్న ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా మంత్రులు భద్రాచలం వచ్చిన సందర్భంలో భద్రాచలం ప్రజల ఆకాంక్షకు అనుకూలంగా మాట్లాడకపోవటం ఇబ్బంది కలిగిందని, అయినా ఎన్నికల సమయంలో వివిధ సభలలో వారు వాగ్దానం చేసిన హామీలను అమలు చేయాలని, ప్రధానంగా గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణం రక్షణకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయన అన్నారు. రామాలయం అభివృద్ధి భద్రాచలం పట్టణ అభివృద్ధికి నేడు ఎన్నికైన ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో సాగు నీరు త్రాగునీరు సమస్యలు పరిష్కారానికి ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి, కే బ్రహ్మాచారి జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక, సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి. వెంకటరెడ్డి బండారు శరత్ బాబు, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్, చుక్కా మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టిసిలో చేరిన టీబీజీకేస్ నాయకుడు బేబీ శ్రీనివాస్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 12/అక్షరం న్యూస్:** సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి గెలుపే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు,రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్,ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ల నాయకత్వం పై నమ్మకం తో మంగళవారం ఐ ఎన్ టి యు సి లో సీనియర్ నాయకులు,తెలంగాణా ఉద్యమ కారులు,ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మెలో కీలక పాత్ర పోషించిన బేబీ శ్రీను(కైలాసకోటి శ్రీనివాస్) ఐ ఎన్ టి సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి సీనియర్ నాయకులు నరసింహారెడ్డి ధర్మపురి గుమ్మడి కుమారస్వామి సదానందం తదితరులు పాల్గొన్నారు

# గనుల్లో డ్రిల్లింగ్, బ్లాస్టింగ్‌ల గురించి అవగాహన

**- సమీక్ష సమావేశం, బ్లాస్టింగ్ డ్రిల్లింగ్ పనుల పై పవర్ ప్రజెంటేషన్ చేసిన డైరెక్టర్లు**




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 12/అక్షరం న్యూస్:** గోదావరిఖని సింగరేణి బంగ్లోస్ ఏరియా ఇల్లందు క్లబ్ లో మంగళవారం"డ్రిల్లింగ్,బ్లాస్టింగ్ గురించి అవగాహన సమీక్షా సమావేశం" నిర్వహించారు. ఈ కార్యక్రమం (ఆర్.అండ్.డి) జియం సుభాని అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథులుగా సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ యన్.వి.కె శ్రీనివాస్,డైరెక్టర్ (పిపి) జి.వెంకటేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు.

ఈ సందర్బంగా ముఖ్య అతిథులు యన్.వి.కె శ్రీనివాస్ ,డైరెక్టర్ (పిపి) జి.వెంకటేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ సింగరేణి ఉపరితల గనులలో నిర్వహిస్తున్న డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ పనులకు ఎక్స్ ప్లోజీవ్ సంస్థ అధికారులకు, ఓబీ రిమూవింగ్ అధికారలకు తగు సూచనలు ఇవ్వటం జరిగింది. ఈ సందర్బంగా ఓవర్ బర్డెన్ కు సంబందించిన బ్లాస్టింగ్ సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. బ్లాస్టింగ్ ఖర్చు తగ్గించుటకు చేపట్టవలసిన ప్రణాళికలు, ఎక్స్ ప్లోజీవ్ నాణ్యతతో కూడిన ప్రమాణలు మెరుగు పరుచుటకు చేపట్ట వలసిన ప్రణాళికలు,ఖచ్చితమైన బ్లాస్టింగ్ వధానాన్ని అమలు చేయుట,బ్లాస్టింగ్ సమయంలో వైబ్రేషన్ శాతం తగ్గించుటకు చేపట్ట వలసిన ప్రణాళికలు,రక్షణ చర్యలు తదితర అంశాల మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చర్చించారు. అలాగే ఉపరితల గనులలో బ్లాస్టింగ్ కోసం వేసే డ్రిల్ హాల్స్ మరియు అందులో నింపు ఎక్స్ ప్లోజీవ్ గురించి చర్చించారు. సాధ్యమైనంత నాణ్యమైన ఎక్స్ ప్లోజీవ్ వినియోగించి నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని సూచించారు. ఉపరితల గనులలో బ్లాస్టింగ్ హెూల్స్ ఏ విధంగా వేయాలో,(డిల్లింగ్ చేయు విధానం వివరించారు. రక్షణతో కూడిన ప్రమాణాలు పాటిస్తూ ప్రమాదాలు జరుగకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవలని ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణపై అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్.జి.రీజియన్ జియంలు,1,2,3, చింతల శ్రీనివాస్,ఎల్.వి సూర్యనారాయణ,సుధాకర్ రావు,భూపాలపల్లి జియం బళ్లారి శ్రీనివాసరావు, బెల్లంపల్లి రీజియన్ జియంలు రవి ప్రసాద్,మనోహర్ ఏరియా ప్రాజెక్టు ఆఫీసర్స్,మేనేజర్స్,ఎక్స్ ప్లోజీవ్ సప్లై ప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ క్రమంలో మంచి నీటి పైప్ లైన్ ధ్వంసం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 12, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మున్సిపాలిటీ ప్రజలకు తాగునీరును సరఫరా చేసే మంచినీటి పైప్ లైన్ నూతన రోడ్డు నిర్మాణ క్రమంలో ధ్వంసం కావడంతో మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్ కౌన్సిలర్లు కమిషనర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గట్టపెల్లి మానేరు వాగు నుండి సుల్తానాబాద్ మున్సిపల్ కు నీరు అందించే ప్రధాన పైపు లైన్ ఐదు చోట్ల పూర్తిగా ధ్వంసమవ్వడం తో పాటు మానేరు వాగులోని రెండు పెద్ద మోటర్లలో ఒక మోటారు కాలిపోవడం తో నీటి సరఫరాలో సమస్యలు ఎదురవుతున్నాయని, మరమ్మత్తులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సుల్తానాబాద్ నుండి గట్టేపల్లి కి వెళ్లే రోడ్డును వెడల్పు చేసే క్రమంలో

మంచినీరు అందించే పైపులైన్లు ధ్వంసం అవడంతో రోడ్డు వెడల్పు నిర్మాణాన్ని తాత్కాలికంగా వాయిదా వేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ధంసమైన చోట్లలో తాత్కాలిక మనవత్తులు చేపట్టి నీరు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ కౌన్సిలర్లు దున్నపోతుల రాజయ్య కూకట్ల గోపి రేవెల్లి తిరుపతి గుర్రాల శ్రీనివాస్, గాజుల లక్ష్మి రాజమల్లు, పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి, మమ్మద్ నిషాద్ రఫీక్, చింతల సునీత రాజు, కమిషనర్ మల్లికార్జున్ లు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల సమ్మెను విజయవంతం





**మహబూబాబాద్ జిల్లా గంగారం డిసెంబర్ 12(అక్షరం న్యూస్):** నేటి నుండి గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె కేంద్ర PJCA పిలుపు మేరకు కొత్తగూడ మండల కేంద్రంలోని తపాలశాఖలో పనిచేస్తున్న గ్రామీణ పోస్టల్ సిబ్బంది నిరవధిక సమ్మెలోకి వెళ్లారు ఈ మేరకు మంగళవారం తపాలా కార్యాలయంలో సమ్మె నోటీసు అందించారు గ్రామీణ తపాలా ఉద్యోగులపై కేంద్రప్రభుత్వం వివక్షను వీడనాడాలని డిమాండ్ చేశారు పెండింగులో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. సమ్మెలో లక్ష్మీనారాయణ,రవి కుమార్,నర్సింహ రావు,శీరిష్ కుమార్, కన్నయ్య,రాములు,స్రవంతి, చంద్రయ్య,రామక్కచంద్రశేఖర్ సునీల్ భవాని,స్వాతి,రహీమా,సాయి చరణ్,సుదర్శన్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావును కలిసిన టి హెచ్ ఆర్ సోషల్ మీడియా కన్వీనర్ దాసరి రవి



**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 12, అక్షరం న్యూస్:** శాసనసభ ఎన్నికల్లో సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఏడవసారి శాసనసభలో భారీ మెజార్టీతో గెలుపొందిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును మంగళవారం తన్నీరు హరీష్ రావు సోషల్ మీడియా కన్వీనర్ దాసరి రవి హైదరాబాద్ కోకాపేట నివాసంలో ఆయనను కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## 2028 వరకు అధ్యక్షుడిగా నేనే ఉంటా...

-ఐదు సంవత్సరాలు పార్టీ ని భుజాలపై నడిపాను
- పార్టీని బలపరచుట కొరకు ఎంతో కృషి చేశా
-తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు..
- పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా నేనే కొనసాగుతా
- జిల్లా డీసీసీ అధ్యక్షులు స్పష్టం చేశారన్న గొడిశాల రామనాథం.



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, డిసెంబర్12(అక్షరంన్యూస్):** పినపాక మండల కాంగ్రెస్ కార్యకర్తలు కొంతమంది తనకు ప్రతిరోజు ఫోన్ చేసి, మండల అధ్యక్షులు మారుస్తున్నారా అంటూ అబద్రతా భావంతో అడుగుతున్నారని మండల కాంగ్రెస్ నాయకులు ఎవరు అధైర్యపడవద్దని ఐదు సంవత్సరాల కష్టపడి అధికారం తెచ్చే దిశగా కలిసి పని చేసామని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు. డీసీసీ అధ్యక్షులు పోదేం వీరయ్య ఆశీస్సులతో 2028 వరకు తానే మండల అధ్యక్షుడుగా కొనసాగుతానని స్పష్టం చేశారు. మండల అధ్యక్షులుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అన్ని గ్యారెంటీలు అన్ని సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## మిత్రుడి తండ్రి అంతిమ యాత్రలో పాల్గోన్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 12/అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మిత్రుడి తండ్రి మరణించగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించి ఓదార్చారు. అనంతరం హైదరాబాదులో జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే తరలించాలి

- అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ), డిసెంబరు 12,** కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే తరలించాలని అదనపు కలెక్టర్ రోహింత్ సింగ్ దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. మండలంలోని ఖిలాషాపూర్, అశ్వరావుపల్లి గ్రామాలలో పిఏసీఎస్. ఐజేపి ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసి వెంటవెంటనే తరలించాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావాల్సిన సదుపాయాలను కల్పించడంతో పాటు కొనుగోలు చేసిన దాన్యాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమ లో డిఎస్వో రోజారాణి, సివిల్ సప్లయ్ డిఎం ప్రసాద్, డిటి శ్రీనివాస్, డిసివో రాజేందర్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు వెళ్తున్నా క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

- బిసి సంఘం జిల్లా నాయకులు నీలి శ్రీనివాస్



**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు12, (అక్షరం న్యూస్) :**ఈ నేల13,14,15 తేదీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నారాయణపేటలో చేపడుతున్నా14 సంవత్సరంల బాల-బాలికల తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు తరలి వెళ్తున్నా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాలబాలికల జట్ల క్రీడాకారులను మంచిగా ప్రోత్సాహిస్తూ మంగళవారం మంచిర్యాల జిల్లా బీసీ సంఘం జిల్లా నాయకులు నీలి శ్రీనివాస్ మంచిర్యాలలో ఆ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.ఆ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి,ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మైలారం శ్రీనివాస్,కోశాధికారి గాజుల శ్రీనివాస్,ఎస్జిఎఫ్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి పరిమళ,కళాశాలల క్రీడల సమాఖ్యకార్యదర్శిబాబురావు,పీడీలు ్,రాజయ్య,విటల్,సుదీప్,క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి




- **మందకోడిగా సాగుతున్న నిర్మాణ పనులపై అసంతృప్తి.**
- **త్వరితగతిన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.**



**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 12, అక్షరం న్యూస్:** పరకాల పట్టణ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకున్నదని మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని నేషనల్ హెల్త్ మిషన్ కింద మంజూరైన ఆస్పత్రి నిర్మాణ పనులకు మంజూరైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి ప్రజలను మోసం చేసిందని ఆస్పత్రి నిర్మాణ పనులు పూర్తికాకపోవడానికి మంత్రి హరీష్ రావు కారణమని ఎమ్మెల్యే ఆరోపించారు. పెండింగ్ బిల్లుల విషయంలో రెండు మూడు రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తాను తీసుకొని పోతానని అధికారులు సంబంధిత వివరాలను తనకు అందించాలని కోరారు.

# జాతీయ సంఘాలకు కార్మికుల ఓట్లు అడిగే హక్కు లేదు

- **టిబిజికెఎస్ జనరల్ సెక్రెటరీ : రాజిరెడ్డి**
- **బాణం గుర్తుపై ఓటు వేసి టిబిజికెఎస్ ను గెలిపించాలి ఏరియా వైస్ ప్రెసిడెంట్ : ఎం.డి.రజాక్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 12/ అక్షరం న్యూస్:** జాతీయ సంఘాలకు కార్మికుల ఓట్లు అడిగే హక్కు లేదని టిబిజికెఎస్ కార్మిక సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాజిరెడ్డి పేర్కొన్నారు. జె.వి.ఆర్ ఓసి నందు కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎం.డి.రజాక్ అధ్యక్షతన జరిగిన గెట్ మీటింగ్ లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిబిజికెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో జాతీయ సంఘాలు పోగొట్టిన ఎన్నో హక్కులు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సాధించిందని ,ఇందులో ప్రధానంగా డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్, మహిళలకు ఉద్యోగ అవకాశాలు, అంబేద్కర్ జయంతికి వేతనంతో కూడిన సెలవు, సంక్రాంతి రంజాన్, క్రిస్టమస్ లకు వేతనంతో కూడిన సెలవు, రిటైర్మెంట్ వయసు పెంపు, కార్మికుల గృహ సముదాయాలకు ఏసి సౌకర్యం మొదలైన హక్కులు సాధించి పెట్టిందని తెలియజేశారు. కానీ జాతీయ సంఘాలు అని చెప్పుకునే వారు ఇంటి కిరాయి కూడా కరువు బత్యం పెరుగుదలతో సమన్వయం చేసి 8,9,10 శాతం గా నిర్ణయించి కార్మికులకు అన్యాయం చేసారని వివరించారు. మూడు సంవత్సరములకు ఒక్కసారి రివ్యూ చేయవలసిన పెన్షన్ స్కీం 20 సంవత్సరాలు అయినా రివ్యూ చేయలేదని, క్యాడర్ స్కీములు, ఎలవెన్స్ ల పై ఎలాంటి చర్చ జరగలేదని విమర్శించారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ ప్రస్తుతం జె.వి.ఆర్ ఓసీలో అనుభవిస్తున్న సౌకర్యాలన్నీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సాధించి పెట్టినవేనని, పీవీ నర్సింహా రావు కాలనీ కి అప్రోచ్ రోడ్డు సాంక్షన్ అయ్యిందని, కొత్తగూడెం నుంచి ట్రాన్స్ఫర్ అయిన ఏ వ్యక్తిని దూర ప్రదేశాలకు వెళ్లకుండా ఉత్తర్వులు నిలిపిన ఘనత తమదేనని , రానున్న సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో బాణం గుర్తుపై ఓటు వేసి కార్మికులందరూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని గెలిపించవలసిన బాధ్యత ఉన్నదని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సత్తుపల్లి ఇన్చార్జిగా చెన్నకేశవరావు, పిట్ సెక్రటరీగా ఉపేంద్ర చారి నియమిస్తూ తీర్మానం చేసి జె.వి.ఆర్ ఓసీలో ప్రాజెక్ట్ ఆఫీసర్, కిష్టారం ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్లకు రజాక్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ ఆదేశానుసారం పరిచయం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ రమేష్ బాబు, బ్రాంచ్ సెక్రటరీ మాధవరెడ్డి, జె విఆర్ఓసి పిట్ సెక్రటరీ ఉపేంద్ర చారి, కిష్టారం ఓ సి ఫిట్ సెక్రటరీ మురళి, రిలే షిఫ్ట్ ఇన్ చార్జీలు క్రాంతి, విజేందర్,ఐ. వి. రెడ్డి, కోన వెంకటేశ్వర్లు,మురళి, కోటి, బారోత్ శ్రీనివాస్, యూసఫ్, అంబ్రోస్, రవిబాబు, లింగమూర్తి, మైన్స్ కమిటీ సభ్యులు సురేష్, సెక్యూరిటీ ఇన్చార్జి విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అక్రమ ఆస్తులకు నిరసనగా బిజెపి నిరసన

- అక్రమాస్తులను జప్తు చేసి ఎంపీపై కఠిన చర్యలు చేపట్టాలి.
- డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు,



**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 12, అక్షరం న్యూస్:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు జారండ్ రాష్ట్ర కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహూ అక్రమ ఆస్తులకు నిరసనగా మంగళవారం పరకాల పట్టణం బస్టాండ్ కూడాలిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్ ,భద్రాద్రి కొత్తగూడెం ప్రభారి దేవునూరి మేఘనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో డాక్టర్ కాళి ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహూ ఇంటి పైన కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఇన్ కమ్ టాక్స్ దాడుల కారణంగా అక్రమంగా సంపాదించిన సుమారు 350 కోట్ల రూపాయల నగదు నిల్వలు బయటపడ్డాయని ఇంకా అతనిపై దర్యాప్తు జరుగుతుందని ఒక ఎంపీ ఇన్ని కోట్లు సంపాదించడం వెనక కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని దీనిపై వారికి పొత్తు ఉందనే సందేహం దేశంలో ప్రతి పౌరుడికి ఉందని ఎద్దేవా చేశారు. ఇలాంటి అక్రమ ఆస్తులను కూడగట్టి దేశాన్ని కొల్లగొడుతున్న నాయకులపై చర్యలు తీసుకొని ఆస్తులను జప్తు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, ఉపాధ్యక్షులు నాగలి రంజిత్, పాలకుర్తి తిరుపతి ,మారేడుగొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, పున్నం అశోక్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు చిలుక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ అన్నలకు ధన్యవాదములు

- మోడెం ఎల్లాగౌడ్ యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ



**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/డిసెంబర్ 12 న్యూస్:** మండలంలోని బుధరావు పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అకస్మాత్తుగా మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ఫ్రీగా అనే పథకాన్ని ప్రవేశపెట్టలేదు. ప్రభుత్వం ఏర్పడక ముందు ఎన్నికల సందర్భంలో ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6గ్యారంటీ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే గ్యారెంటీని ప్రవేశపెట్టడం జరిగింది. ఆ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు, మహిళలు, ఆటో డ్రైవర్లు అందరూ మద్దతిచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడడంలో కీలక పాత్ర పోషించడం జరిగింది. ఓటమిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు కొంతమంది ఆటోడ్రైవర్ అన్నలను పావుగా వాడుకొని రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. దయచేసి ఆటో డ్రైవర్ అన్నలు గమనించాలె ఎన్నికల సందర్భంలో ఈ పథకాన్ని మీ ముందు ఉంచి మీ దీవెనలతో గెలిచి నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఏది ఏమైనా రాబోయే రోజుల్లో ఆటో డ్రైవర్ అన్నల సమస్యల పరిష్కారానికై మన ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల యువజన కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు పల్స ప్రశాంత్ అనిల్ రాథోడ్, బుధరావుపేట యువజన కాంగ్రెస్ మొలకల మురారి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెడిపాక వినోద్, యూత్ నాయకులు బొల్లం హరీష్ ,సులేమాన్, షరీఫ్, కుమార్,మహేష్, నజీర్ ,యకన్న, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి



- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 12, అక్షరం న్యూస్:** మంగళవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నడికుడ మండల పరిధిలోని పార్టీ ముఖ్య నాయకులతో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గ్రామ బూత్ ల వారిగా పోలైన ఓట్ల వివరాలను వివరిస్తూ సమీక్షించారు. గ్రామ, మండల స్థాయిలో కాంగ్రెస్ బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం నమ్మకం పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ ,మండల స్థాయి పార్టీ నాయకులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును సన్మానించిన కెటిపిఎస్ చీఫ్ ఇంజనీర్లు

- 5,6,7 దశల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ డిసెంబర్.12/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను కెటిపిఎస్ 7వ దశ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వర్లు ,5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఇంజనీర్ కె.శ్రీనివాస్ లు మర్యాదగా పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే కూనంనేని ని పూల బొకే అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కెటిపిఎస్5,6,7 దశల మరియు ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో డి.ఈ లు ఎస్.ఎన్.ఎస్ శేఖర్, జాస్తి శ్రీనివాసరావు , వై. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువతి బలవన్మరణం



**హనుమకొండ/భీమదేవరపల్లి/ డిసెంబర్ 12 (అక్షరం న్యూస్):** క్షణికావేశంలో యువతి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన చెప్యాల ఆనందం సుశీల దంపతులకు ఇద్దరు కూతుళ్లు. వీరి రెండో కుమార్తె చెప్యాల హరిప్రియ (26) నర్సింగ్ పూర్తిచేసుకుని ఇంటి వద్దె ఉంటుంది. మంగళవారం ఆనందం సుశీల వారి పనుల నిమిత్తం బయటికి వెళ్లారు. పని చూసుకొని సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చారు. హరిప్రియ చున్నితో ఫ్యాన్ కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది. వెంటనే తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్య గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్యే మాధవరెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన ఖానాపూర్ ప్రెస్ క్లబ్ కమిటీ



**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం డిసెంబర్ 12 అక్షరం న్యూస్:**

నర్సంపేట నియోజక వర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా ఖానాపూర్ ప్రెస్ క్లబ్ కమిటీ కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడిగే మల్లేష్ ప్రధాన కార్యదర్శి మెర్గు గంగాధర్,గౌరవ అధ్యక్షులు కందలోజు శ్రీను,కోశాధికారి షేక్ యాకుబ్ పాషా,సభ్యులు జలికే లింగన్న యాదవ్,సురేష్ నాయక్, భరత్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన పంచాయతీ ఉద్యోగులు...



**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 12/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్కను తన స్వగృహంలో పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ కందిపాటి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యలను ఆమెకు వివరించారు.దానికి సీతక్క సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నర్సింహులు,శ్రీనివాస చారి,మహబూబాబాద్ జిల్లా నాయకులు గోపాల్,కట్టయ్య,రాము తదితరులు పాల్గొన్నారు...

## అంతర్ జిల్లా దొంగ అరెస్టు

- 15 తులాలు బంగారం ఒక ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ స్వాధీనం.

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 12 /అక్షరం న్యూస్ :** నెలరోజుల క్రితం భూపాలపల్లికి చెందిన దురిశెట్టి స్వామి నిరంజన్ అనే దొంగ మరి కొంత మంది భద్రాచలం లోని గోల్డుస్మిత్ కాలనీ కి చెందిన ఉండు మాధవ రావు అనే వ్యక్తి యొక్క ఇంట్లోకి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించి బీరువా పగులగొట్టి దానిలో ఏమి దొరక్కపోతే ఇంటి ముందు నిలిపి ఉంచిన హొండా షైన్ బండిని దొంగిలించాడు. ఇట్టి పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా, 20.11.2023 ఈ దొంగతనము కి పాల్పడిన ముగ్గురు వ్యక్తులు మైపా నవీన్, పూజారి సూర్య ప్రకాష్ మరియు సాయి తేజను వారి దగ్గర నుండి హొండా షైన్ మోటార్ సైకిల్ని స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేయడం జరిగింది. తిరిగి ఇట్టి కేసులో మెదటి ముద్దాయి అయిన దురిశెట్టి స్వామి నిరంజన్ ఈ రోజు ఫారెస్ట్ చెక్ పోస్ట్ వాహన తనిఖీ చేస్తుండగా సారపాక వైపు నుండి భద్రాచలంనకు దొంగ మోటార్ సైకిల్ పై వస్తుండగా పట్టుకుని విచారించగా, ఇట్టి వ్యక్తి ఇంతకు ముందు పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చా తరువాత కూడా దొంగతనాలు చేశాడు. ఈ కేసు తో పాటు మణుగూరు, గోదావరిఖని లో కూడా దొంగతనాలు చేసి ఆ దొంగతనం చేసిన బంగారాన్ని అతని స్నేహితుడు అయినా సాయి తేజకి ఇచ్చి గుర్తుతెలియని వ్యక్తులు అమ్ముకొని రమ్మని చెబుదామని వెళ్తుండగా పట్టుకోవడం జరిగింది. అతని నుండి రెండు ప్రాంతాలలో దొంగిలించిన 15 తులాలు బంగారు వస్తువులు మరియు ఒక ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ ను స్వాదినాపర్చుకొని భద్రాచలం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపించానైనది.

## కాంగ్రెస్ ద్వారానే సంక్షేమ పథకాలు: దయాకర్ రెడ్డి



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 12 /అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ద్వారానే సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతాయని దయాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం రూరల్ మండలం కొండాపురం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలందరికీ ఉపయోగపడతాయని అన్నారు. పార్టీలో చేరిన వారికి చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. అన్నా అంటే నేనున్నా అనే నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గం రావటం ప్రజలందరి అదృష్టమని తెలిపారు. రాబోయే రోజుల్లో పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటమే శ్రీనివాస్ రెడ్డి లక్ష్యమని అన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

- అభినందించిన డీఈవో గోవిందరాజులు.

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 12(అక్షరం న్యూస్):** 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి నిర్వహించిన వాలీబాల్ అండర్ 14 స్కూల్ గేమ్స్ లో అచ్చంపేట పాఠశాలకు చెందిన కనిమొల్లి,శ్రీవల్లి,నవీన్ ముగ్గురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ పాండు తెలిపారు. వాలీబాల్ పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకొచ్చారన్నారు. మంగళవారం డీఈఓ గోవిందరాజులు విద్యార్థులను అభినందించారు. ఈ నెల 13వ తేదీలో నారాయణపేట జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఉత్తమ క్రీడాకారులగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాండును డిఈవో గోవిందరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు, ఎస్ పి సి కార్యదర్శి ప్రసాద్ గౌడ్, వెంకటేశ్వర్ల శెట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్, చక్రపాణి, క్రీడాకారులు కనిమొల్లి,శివల్లి ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకునికి పిహెచ్‌డి అవార్డ్ చేసిన కాకతీయ యూనివర్సిటీ

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 12/ అక్షరం న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్‌ఓడిగా విధులు నిర్వహిస్తున్న సూదిరెడ్డి నరేందర్ రెడ్డి కి కాకతీయ యూనివర్సిటీ పిహెచ్‌డిని అవార్డ్ చేసింది. యూనివర్సిటీ కాలేజ్ అఫ్ కామర్స్ మరియు బిజినెస్ మేనేజమెంట్ కు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ డి. సక్రీయా పర్యవేక్షణ లో "రోల్ ఆఫ్ ఐ.అర్. డి. ఏ. ఐ రెగ్యులేటింగ్ హెల్త్ ఇన్సూరెన్స్ ఇండియా ఏ స్టడీ" అనే అంశంపై పరిశోధన గాను సూదిరెడ్డి నరేందర్ రెడ్డి కి డాక్టరేట్ ఇవ్వటం జరిగింది.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాన్ మిల్టన్ , వైస్ ప్రిన్సిపల్ డి .భద్రయ్య, అకడిమిక్ కోఆర్డినేటర్ డి .వీరన్న అధ్యాపకులు యస్.శ్యాం ప్రసాద్ కామేశ్వరరావు, శ్రీను , రమేష్ అభినందనలు తెలియజేశారు తెలియజేశారు పర్యవేక్షకులు డి.



సక్రీయకి నరేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు.

# కెసిఆర్ త్వరగా కోలుకోవాలని సాయిబాబా మందిరంలో పూజలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్/ డిసెంబర్ 12 :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సింగల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ప్రపంచ దేశాలు మెచ్చుకున్న గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అని వారు కొనియాడారు, తెలంగాణ రాష్ట్ర తొలి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం పాటుపడినట్టు ప్రతిపక్ష నేత గా ప్రజల పక్షానా హుందాగా



పోరాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆరు హామీలను నెరవేర్చాలని లేకుంటే ప్రజల పక్షానా పోరాడుతామని వారు అన్నారు,

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ఎలగందుల అనసూయ నర్సింలు , ఎఎంసి మాజీ చైర్మన్ అందె సుభాష్ ఎఎంసి మాజీ ఉపాధ్యక్షులు బందారపు బాల్ రెడ్డి , డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్ , గంట బాలా గౌడ్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు నంది కిషన్ , నేవూరి నవ జీవన్ రెడ్డి, ఎలగందుల బాబు, గోషిక దేవదాస్, పునుగోటి సత్యం రావు , రవి , దూస శ్రీ నివాస్ , శ్రీ నివాస్ గౌడ్, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఆటో యూనియన్ ఆధ్వర్యంలో

# మద్నూర్‌లో ఆటో డ్రైవర్లు నిరసనలు



**మద్నూర్ /డిసెంబర్ 12(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ భాగంగా మహిళలకు బస్సు చార్జీలు ఉచితంగా ప్రయాణ సౌకర్యాలు కల్పించడం తో ఆటో ద్వారా ఉపాధి కలుగే వారికి జీవితాలు గాత్యంతరంగా ఏర్పడుతున్నాయి. మంగళవారం రోజున మద్నూర్ కేంద్రంలో ఆటో డ్రైవర్లు తమ యొక్క ఆటోలను నిలిపివేసి నిరసనలు తెలిపారు. ఆటో డ్రైవర్లు స్థానిక తహసీల్ కార్యాలయానికి చేర్కొని అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి వినతి పత్రం అందించడం జరిగింది. సుమారు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆటో డ్రైవర్లు నిరసనలు తెలిపారు. యూనియన్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం తో ఆటో డ్రైవర్లు దివాలా తీసినట్టుగా ఉన్నదని తెలిపారు. మహిళలు ఎవరు కూడా ఆటోలో ప్రయాణం చేయకుండా బస్సులలో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించడం తో అందరు బస్సులలో ప్రయాణం చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తక్షణమే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం నిలిపి వేసి ఆటో నడుపే కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం ముఖ్యంగా ఆటోలు మీద ఆధారపడ్డ కుటుంబాలు కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం భాగస్వామ్యం అయ్యామని మేము కూడా ఓట్లు వేసి మద్దతు అందించిన విషయాన్నీ తెలిపారు . రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో ఆటో ద్వారా నిత్యం కూలి సంపాదించి కుటుంబ పోషణ జీవనా విధానం కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఉచిత ప్రయాణం సౌకర్యం తో ఆటో వాలా జీవితాలలో ఉపాధి కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నో వేల కుటుంబాలు ఆటో పై ఉపాధి మీద ఆధారపడ్డారని తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా కనీసం ఆటో వాళ్లకు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటో నడిపిన వారికి కనీసం డీజిల్ డబ్బులు కూడా మిగలడం లేదని తెలిపారు. ఆటోలపై ఉన్నటువంటి బాకీ ఫైనాన్సులు, కిస్తీలు, ఈయంఐ కూడా మిగలకుండా ఆటో వాలా జీవితాలు చీకటి జీవితాలుగా మారుతున్నాయి అని తెలిపారు. పేద బడుగు బలహీన మైనారిటీ వర్గాల వారి యొక్క జీవనా ఉపాధి ఆటోలపై ఆధారపడటంతో బస్సులలో ఉచిత ప్రయాణం ఒక పిడుగు లాగా ప్రత్యక్షం కావడం తో ఉపాధి కోల్పోయి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం జరుగుతుందని తెలిపారు. ఆటో డ్రైవర్ల కుటుంబాల పోషణ భారం, పిల్లల యొక్క చదువులు, ఫైనాన్సర్ల వేధింపులు లాంటి సమస్యలు స్పష్టంగా ఏర్పడుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఆటోల ద్వారా ఉపాధి లభించేటట్లు హామీలను సవారణ చేయాలనీ ప్రధానంగా నిరసన ద్వారా ఆటో డ్రైవర్లు తమ యొక్క ఆవేదనను తెలియజేశారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు కు కూడా ఆటో డ్రైవర్లు తమ యొక్క నివేదికను అందజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకోవెల్లి ఆటోవాలను ఆదుకోవాలని కోరడం జరుగుతుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం లో మండల ఆటో యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులు

- న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలి.
- ఏ ఐ జి డి ఎస్ యు తెలంగాణ సర్కిల్ ఉపాధ్యక్షుడు జి.శంకరయ్య




**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/డిసెంబర్ 12(అక్షరం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ లో పనిచేస్తున్న జిడిఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జిడిఎస్ జె సి ఏ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మొదటి రోజు మంగళవారం స్థానిక ఉపతపాల కార్యాలయం ముందు గ్రామీణ తపాలా ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏ ఐ జి డి ఎస్ యు తెలంగాణ సర్కిల్ ఉపాధ్యక్షుడు జి శంకరయ్య మాట్లాడుతూ 2016 లో గ్రామీణ తపాలా ఉద్యోగుల పని పరిస్థితులు వేతనాల పరిశీలన కోసం నియమించబడిన కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ లోని సానుకూల అంశాలను అమలు పరచకుండా డిపార్టుమెంటు కేంద్ర ప్రభుత్వం కావాలని గ్రామీణ తపాలా ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ రకాల తపాలా సేవల తో పాటు ఆసరా పెన్షన్ డబ్బు లు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల కు డబ్బులు ఏ ఈ పి ఎస్ ద్వారా మినీ ఏటీఎం లా ప్రజల అవసరాలకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందజేస్తున్న తమను కేవలం 4. 5 గంటలే పనిచేస్తున్న అదనపు ఉద్యోగులు గా గుర్తిస్తు తమకు తీరని అన్యాయం చేస్తున్నారని. జిడిఎస్ లకు 8గంటలపని పెన్షన్ తో సహా అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ లో సూచించిన విధంగా సీనియర్ జిడిఎస్ లకు 12. 24 .36. సంవత్సరాలకు సర్వీస్ కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ ఆర్థికపరమైన ఉన్నతిని కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రూప్ ఇన్సూరెన్స్ ఐదు లక్షలు గ్రాట్యుటీ ఐదు లక్షలు కు పెంచాలని జిడిఎస్ సిబ్బంది సంవత్సరం లో 20 రోజులు ఇస్తున్న వేతనం కూడిన సెలవు లను 150 రోజులు దాచుకొని నగదుగా మార్చుకుని సౌకర్యం కల్పించాలని జిడిఎస్ వారి కుటుంబ మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని కమిటీ రిపోర్ట్ చేసిన విధంగా బస్సింగ్ విధానాన్ని అమలు చేయాలని ఎస్డీబిఎస్ లో జిడిఎస్ కాంట్రిబ్యూషన్ 10% మరో 10 శాతం కంట్రిబ్యూషన్ డిపార్ట్మెంట్ జమ చేసి తాత్కాలిక పెన్షన్ సౌకర్యం కల్పించాలని రెగ్యులర్ జిడిఎస్ సెలవు పెట్టినప్పుడు వర్క్ లోడ్ తో సంబంధం లేకుండా సబ్టిట్యూట్ ను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించాలని ఇన్సెంటివ్ విధానాన్ని రద్దుచేసి ఐపిపిబి ఆర్ పిఎల్ఐ పిఎల్ఐ ఎన్ ఆర్ ఈ జి ఎస్ మరియు అన్ని రకాల సేవింగ్ పథకాలను పని భారం లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిపియం లు రాములు రమాదేవి వెంకటమ్మ మౌనిక శ్రీలత నఫీజ్ బేగం మల్లేష్ శివకుమార్. నర్సింహ్మాస్వామి శివ ఏబిపియం లు రాములు మనోహర్ బాల్ చెన్నయ్య కృష్ణయ్య శ్రీధర్ శివ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కడియం



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) డిసెంబర్ 13 :** మండలంలో ని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త కుసుంబా శంకర్ రావు అనారోగ్యంతో మృతి చెందగా ఆకుటుంబాన్ని స్టేషన్ ఘనపూర్ యం.ఎల్.ఎ కడియం శ్రీహరి శంకర్ రావు భౌతిక కాయానికి పూలమాలవేసి సంతాపం తెలిపికుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ శంకరావు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు, పరామర్శించిన వారి లో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## హుస్నాబాద్ రూపురేఖలు మార్చబోతున్న : పొన్నం...

- భీమదేవరపల్లి కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ప్రకాష్



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 12 (అక్షరం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేగా గెలిచి, తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పదవి వరించడంతో హుస్నాబాద్ నియోజకవర్గ రూపురేఖలు మారబోతోన్నాయని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నంకు ములుకనూరుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సుధాకర్ తో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలు ఒక్కొక్కటిగా అమలుచేస్తుందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సమీక్షలు చేస్తున్నారని, త్వరలోనే పనులు మొదలు పెడతారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్ గుప్తా, డాక్టర్ ఎదులాపురం తిరుపతి తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో మహా అన్నదానం...



**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 12/అక్షరం న్యూస్:** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో మంగళవారం నాడు డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి జ్యోతి దంపతుల కుమారుడు శ్రీనేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప మాలదారులకు మహా అన్నదానం చేశారు.ఈ సందర్భంగా అంబటి మహేందర్ రెడ్డి దంపతులు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయ్యప్ప మాలదారులకు తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేయడం సంతోషకరమన్నారు.అయ్యప్ప స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్ప స్వామిని ఈ సందర్భంగా వేడుకున్నట్లు వారు తెలిపారు.

## జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా నాగా సీతారాములు ఎన్నిక

- రెజ్లింగ్ క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తా రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు : నాగ సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 12 /అక్షరం టౌన్ న్యూస్:** భద్రాద్రి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా మాజీ క్రీడాకారుడు నాగా సీతారాములు ఎన్నికయ్యారు. కొత్తగూడెంలోని క్రీడా మైదానంలో తెలంగాణ రాష్ట్ర అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పి .కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ కమిటీ సమావేశంలో సభ్యులంతా మాజీ క్రీడాకారుడైన నాగా సీతారాములును గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన ఈ పదవిలో 2 సంవత్సరాలు కొనసాగుతారు. ఈ సందర్భంగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కు గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన నాగా సీతారాములు మాట్లాడుతూ జిల్లాలో రెజ్లింగ్ క్రీడాభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారాలు అందిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. నాగా సీతారాములు గౌరవ అధ్యక్షులు ఎంపికైన సందర్భంగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి .కాశీ హుస్సేన్, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ కె. కృష్ణారావు, జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇ.మొగిలి, జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధి సదానందం, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.నిహారిక పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు కోచ్ లు సీనియర్ క్రీడాకారులు సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## హత్నూర తెలంగాణ ఉద్యమకారుల నూతల కమిటీ ఎన్నిక...



**మెదక్, బ్యూరో, హత్నూర, డిసెంబర్,12( అక్షరం న్యూస్):**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ కాసాల శివారు లో రాయిగొట్టే చింతల్ దర్గా దగ్గర తెలంగాణ ఉద్యమకారులు సమావేశం జరుపుకున్నారు నూతన కమిటీ ఎన్నుకున్నారు ఉద్యమ గౌరవ అధ్యక్షులుగా దేవేందర్ రావు హత్నూర ఉద్యమకారుల అధ్యక్షుడిగా చెన్నై నర్సింలు ఉప అధ్యక్షులుగా మారుతీ రాజ్ ఇంద్ర శేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా పటాన్ చెరువు నరేందర్ ప్రచార కార్యదర్శిగా సురేష్ గౌడ్ సహాయ కార్యదర్శి బీ మల్లేశం కోశాధికారి బక్కన్న గారి సురేందర్ రెడ్డి శంకర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పూసల శ్రవణ్ కుమార్ గౌరవ సలహాదారులు బి యాదగిరి ఆర్గనైజింగ్ కార్యదర్శి దూడీ పోచయ్య కార్యవర్గ సభ్యులు గౌస్ పాషా ఎండి హబీబ్ బాబా బండగల నర్సింలు ఆవుల మల్లేష్ రాజీవ్ గాంధీ కంచర్ల అశోక్ డప్పు వెంకటేశం వీరేశం కాజా పాషా హత్నూర ఉద్యమకారుల అధ్యక్షులు చెన్న నర్సింలు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఉద్యమకారులకు ఇండ్ల పట్టాలు పెన్షన్ ఉద్యమకారులకు రెండు ఎకరాల భూమి కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాకర్ రెడ్డి యాదయ్య వాజీత్ జహీర్ ఖాజా నజీర్ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# భూసారాన్ని పెంచే వర్మి కంపోస్టు..!



**మెదక్ బ్యూరో/ డిసెంబర్ 12( అక్షరం న్యూస్):** భూసారన్ని పెంచే వర్మీ కంపోస్ట సాధారణంగా గ్రామాల్లో రైతులు పశువుల పేడను, వ్యవసాయ వ్యర్థ పదార్థాలను కుప్పలుగా వేస్తారు. ఇలా చేయడం వలన అవి ఎండకు ఎండి, వానకు తడిసి సహజ పోషకాలను చాలావరకు కోల్పోతాయి. కాబట్టి ప్రత్యామ్నాయంగా సేంద్రీయ వ్యర్థ పదార్థాలను గుంటలో సేకరించి వటిలోనికి ప్రత్యేకమైన వానపాములను ప్రయోగించడం ద్వారా తయారు చేయబడే ఎరువునే వానపాముల ఎరువు లేదా వర్మి కంపోస్టు అంటారు. వానపాములకు సేంద్రీయ పదార్థాలను ఆహారంగా వేస్తే అవి తిని విసర్జించే పదార్థాన్ని 'వర్మి కంపోస్ట్' అంటారు. వానపాములు తీసుకున్న ఆహారం జీర్ణవ్యవస్థలో అనేక రూపాంతరాలు చెంది అనేక రసాయనాలతో మిళితమైన పదార్థాన్ని విసర్జిస్తాయి. ఆ పదార్థంలో పోషకాలతో పాటు అనేక రకాల విటిమిన్లు, ఎంజైములు... ఉండటం వల్ల వర్మికంపోస్టు చేసే మేలు చాలా ఎక్కువ.

వర్మి కంపోస్టు్కు అనువైన వానహీములు 1) పెరియానిక్స్ ఎక్సపెటస్, 2 4) లాంపేట్ మారుతి) ఇసిని ఫోటిడా, 3) యూడ్రిల్లస్ యాజిని




**వర్మి కంపోస్టులో పోషకాలు:**

సత్రజని - 1.23 %, - 2.40%, - 0.67-1.93%, È/N నిష్పత్తి 11.64, సేంద్రీయ పదార్థాలు - 20.46%, సేంద్రీయ కర్బనం - 11.88 %

**వర్మి కంపోస్ట్ బెడ్ తయారీ విధానం:**

- గుడిసెలో వర్మి కంపోస్ట్ బెడ్ వేసుకుంటే ఎండ వేడి నుంచి, వాన నుంచి వానపాములను కాపాడుకోవచ్చు. చెట్టు నీడలో కూడా బెడ్ వెసుకోవచ్చు. భూమిపైన న ఒక అడుగు ఎత్తు, ఒక గజము వెడల్పు ఉండేలా బేడ్ తయారు చేసుకోవాలి. నీడను బట్టి ఎంత పొడవైనా వేసుకోవచ్చు.
- బెడ్ కట్టిన తర్వాత అడుగు భాగాన ఒక ఇంచు ఇటుక వరుస, ఆ పైన ఒక ఇంచు మందం మట్టి వరుస వేయాలి. జిగటు మట్టి వేయకూడదు. తర్వాత మట్టి వరుసపైన 3 ఇంచుల మందం మురిగిపోయే చెత్త వరుస వేసుకోవాల్, ప్లాస్టిక్, గాజ, రబ్బర్లు, టెన్ మొదలైన వస్తువులు బెడ్లలో వేయకూడదు.
- తర్వాత చెత్త వరుసపై 5 ఇంచుల ఎండిన పేడ వరుస వేసుకోవాలి. పచ్చి పేడ వేయకూడదు. బెడ్ పూర్తిగా తడిసే వరకు నీళ్లు పోయాలి.
- బెడ్ తయారు చేసిన తరాత్ర దానిపై 3వేల నుంచి 5వేల వానపాములు వదలాలి. బేడ్ లో ఎప్పుడూ తేమ ఉండేలా ఎండాకాలంలో రోజూ 5 నుంచి 6, వానాకాలంలో 4 నుంచి 5 బిందెల నీళ్లు పోయాలి.
- క్రమంగా వానపాములు ఆ వ్యర్థ పదార్థాలన్నింటినీ తిని విసర్జిస్తాయి. వానపాముల సంఖ్య ఎక్కువ ఉంటే వర్మి కంపోస్టు తొందరగా తయారవుతుంది
- కంపోస్ట్ తయారైన తర్వాత 4-5 రోజులు నీళ్లు పోయడం ఆపేయాలి. ఇలా చేయడం వల్ల వానపాములు క్రిందికి వెళ్ళిపోయి వర్మి కంపోస్టు తీసుకొనుటకు వీలవుతుంది.
- కుప్పల నుంచి కంపోస్టు ఎరువును తీసుకొని ఇసుక పట్ట జల్లెడతో పట్టాలి. . ఇట్లా చేస్తే కంపోస్టులో ఎక్కడైన వానపాములు మిగిలితే వాటిని మళ్లీ బెడ్ వేసుకోవచ్చు. జల్లెడ పట్టిన ఎరువును సంచులలో నింపుకోవాలి.

ఏ బెడ్ తయారు చేసిన తర్వాత దానిపై 3వేల నుంచి 5వేల వానపాములు వదలాలి. బేడ్ లో 'ఎప్పుడూ తేమ ఉండేలా ఎండాకాలంలో రోజూ 5 నుంచి 6, వానాకాలంలో 4 నుంచి 5 బిందెల నీళు ్ల పోయాలి.

లి క్రమంగా వానపాములు ఆ వ్యర్థ పదార్థాలన్నింటినీ తిని విసర్జిస్తాయి. వానపాముల సంఖ్య ఎక్కువ ఉంటే వర్మి కంపోస్టు తొందరగా తయారవుతుంది.

- వర్మి కంపోస్ట్ తయారైన తర్వాత 4-5 రోజులు నీళ్లు పోయడం ఆపేయాలి. ఇలా చేయడం వల్ల వానపాములు క్రిందికి వెళ్ళిపోయి వర్మి కంపోస్టు తీసుకొనుటకు వీలవుతుంది.
- కుప్పల నుంచి కంపోస్టు ఎరువును తీసుకొని ఇసుక పట్టె జల్లెడతో పట్టాలి. ఇట్లా చేస్తే కంపోస్టులో ఎక్కడైన వానపాములు మిగిలితే వాటిని మళ్లీ బెడ్ వేసుకోవచ్చు. జల్లెడ పట్టిన ఎరువును సంచులలో నింపాలి
- వర్మి కంపోస్టును చైతులు ఎకరాకు నుండి 12 క్వింటాళ్ళ వరకు వివిధ పంటలకు వాడవచ్చు, పండ్ల తోటలకు కూడ బాగా ఉపకరిస్తుంది. ప్రతి చెట్టుకు 5 నుండి 10 కిలోల వరకు ఈ ఎరువును వేయటం వల్ల మంచి ఫలితాలను సాధించవచ్చు. వర్మి కంపోస్టును సంవత్సరానికి ఒకటి లేదా రెండు

**సార్లు వాడవచ్చు వర్మి కంపోస్ట్ ఉపయోగాలు:**

- 'వర్మి కంపోస్ట్ లో స్థూల, సూక్ష్మ పోష పోషకాలు, సూక్ష్మపోషకాలే కాకుండా సేంద్రీయ కీర్బనం, విటమిన్లు, హార్మోన్లు, కీటోన్లు, ఎంజైములు కలిగి ఉండటం వల్ల ఇది మొక్కల సమగ్ర పెరుగుదలకు దోహదపడుతుంది.
- నేల స్వభావమును, నేలలోని గాలిని, నీటిని పట్టి ఉంచే స్వభావాన్ని పెంచుతుంది. నేల కోతకు గురికాకుండా అరికడుతుంది.
- నేల ఆమ్ల, క్షార స్వభావాన్ని తటస్థ పరుస్తుంది. లి చెరుకులో వర్మి కంపోస్ట్ వాడకంతో దిగుబడి, రసంలో పంచదార శాతం పెరిగినట్లు పరిశోధనలో తేలింది. .
- కూరగాయలు, పండ్ల తోటల్లో వర్మి కంపోస్ట్ వాడకంతో మంచి రంగు, రుచి రావడమేకాకుండా అవి నిల్వ ఉండే సమయం పెరిగింది.
- పూల మొక్కల్లో వర్మి కంపోస్ట్ వాడకంతో సైజులో పూల దిగుబడి పెరగడంతో పాటు ఉంటాయి. మంచి రంగు, సువాసన, ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.



# ఎమ్మెల్యే మురళినాయక్‌కు అభినందనల వెల్లువ...

**- పూలగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కేసముద్రం మండల నాయకులు...**



**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 12/అక్షరం న్యూస్:** మానుకోట నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ కు అభినందనలు వెల్లువెత్తాయి.మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఆయన నివాసం వద్ద మంగళవారం నాడు పార్టీ శ్రేణులతో సందడిగా మారింది.ఈ సందర్భంగా కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పూల గుచ్ఛాన్ని అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ.. మానుకోట అభివృద్ధి మురళి నాయక్ తొనే సాధ్యమవుతుందన్నారు.నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వ శాఖలలో అవకతవకలు జరగకుండా పారదర్శకంగా అదికారులు పనిచేసేలా చర్యలు చేపడతారన్నారు. ప్రజా నాయకుడు పాలనలో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో యువతకు పెద్ద పీట వేయబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు.ఎన్నడు కనీ విని ఎరుగని రీతిలో 52 వేల పై చిలుకు అత్యధిక భారీ మెజారిటీతో గెలుపొందడం ఇదే మొదటిసారన్నారు.అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.మానుకోట నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో తనను గెలిపించినందుకు మానుకోట నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని, పాలకునిగా కాకుండా సేవకునిగా పనిచేస్తానన్నారు. స్థానికంగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజల మధ్యలో ఉంటానన్నారు.తన గెలుపులో భాగస్వాములైన పార్టీ నాయకులకు,కుల సంఘాల నాయకులకు,ప్రజా సంఘాల నాయకులకు ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సురేందర్,మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మాజీ సర్పంచ్ బండారు దయాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షులు దామర కొండ ప్రవీణ్ కుమార్, మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్,గౌడ సంఘం జాక్ కన్వీనర్ సమ్మెట వెంకన్న గౌడ్,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల నరసయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గండి శ్రీనివాస్,కల్వల మాజీ ఉపసర్పంచ్ పెదగొని రవి గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచర్ల రాములు,దడ్వాయి సంఘం మండల అధ్యక్షులు ఎర్రం శెట్టి అశోక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాశెట్టి రాములు,నియోజకవర్గ యూత్ నాయకులు శ్రవణ్ గౌడ్,వల్లాల రాజేందర్,కొండేటి కళాధర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 14 ఏళ్లుగా పక్షులు, జంతువులకు ఆహారం వేస్తున్న బాబురావు

**- మాజీ సింగరేణి ఉద్యోగి బాబురావుపై అక్షరం ప్రత్యేక కథనం- మీకోసం..**





**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు12, (అక్షరం న్యూస్) :** సింగరేణి బొగ్గు సంస్థలో ఉద్యోగం చేసి రిటైర్డ్ కాబడిన జి.బాబురావు అనే మాజీ సింగరేణి డ్రైవర్ గత14 సంవత్సరాలుగా మూగ పక్షులు,మూగ జంతువులకు నిత్యం ఆహారం అందిస్తూ ఆయనకు సాటి ఎవరు లేరని నిలుస్తున్నాడు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర ఆలయం సమీపంలో నివసిస్తున్నా గంధం బాబురావు అనే రిటైర్డ్ ఉద్యోగి సింగరేణిలో దాదాపు 40 సంవత్సరాలు డ్రైవర్ గా ఉద్యోగం చేసారు.కాగా ఆర్కేపీలో బాబురావు అంటే తెలియని వ్యక్తి ఎవరు ఉండరు అని చెప్పడంలో అసలు సందేహం లేదు.ముఖ్యంగా బాబురావు 2014 ఏడాది నుంచి ఆహారం కోసం సతమతమయ్యే పక్షులు ఇంకా జంతువులు,కాకులు,కుక్కలు, ఆవులు, కోతులకు ప్రతిరోజు ఉదయం లేవగానే ఆయన సొంత కారులో ఆ జంతువులకు సంబంధించిన ఆహార పదార్థాలు కాబడిన చపాతీలు పండ్లు గింజలు పెట్టుకుని తీసుకోవచ్చి ఆ మూగ పశువులు మూగ జంతువులకు పక్షులకు ప్రతిరోజు వాటిని ఆహారంగా సమకూరుస్తున్నాడు.అయితే ఆహారం కోసం ఇండ్లలోకి వచ్చే కోతులు అలాగే రోడ్లపై ఇంకా ఇండ్లలో తిరిగే ఆవులను కూడా దృష్టిలో పెట్టుకొని చపాతీలను ప్రతిరోజు ఆ మూగ జంతువులకు ఆహారంగా పెడుతున్నాడు.అంతేకా కుండా పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తాలో ఉదయం లేవగానే అక్కడికి వచ్చేసి అక్కడి పక్షులు,కాకులకు కూడా ఆ మూగ పక్షులకు కావలసిన గింజలు చపాతీలు ఆహారంగా వేయడంతో ఆ పక్షులు గుంపులు గుంపులుగా వెంటనే వచ్చి తినడం కనిపిస్తుంది.అదేవిధంగా పట్టణంలోని వివిధ కాలనీలలో ముఖ్యమైన చౌరస్తాలలో కూడా ఆయన చేరుకొని అక్కడ ఆహారం దొరకక అరుపులతో అలమటిస్తూ దిక్కుతోచక నివసిస్తున్నా ఆ కోతులకు కూడా ఆయన ప్రతి రోజు చపాతీలు అందిస్తున్నాడు.ఆ మూగ పక్షులు జంతువులకు బాబురావు అందిస్తున్నా చక్కటి చిన్న సేవలతో ఆ దేవుని ఆశీర్వాదాలు కూడా మంచిగా ఉంటున్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేస్తున్నాడు.ఆ నేపథ్యంలోనే మూగ జంతువులు పశువులకు నిస్వార్థంగా బాబురావు అందించే ఆహారానికి ప్రతి నెల దాదాపు 5000 కూడ ఖర్చు అవుతుందని అక్షరం దినపత్రిక మంచిర్యాల జిల్లా బ్యూరో కలువల శ్రీనివాస్ ప్రతినిధికి ఆయన వివరించారు.అదేవిధంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నిర్మించిన గణపతి దేవాలయం ఇంకా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం నిర్మాణం విషయంలో కూడా బాధ్యతాయుతమైన ఆయన ఒక దాతగా నిలిచాడు.అంతేకాకుండా పట్టణంలో ఇప్పటికి కూడా అనేక సంక్షేమ సాంఘిక కార్యక్రమాలలో బాబురావు పాల్గొనడమే గాక విశేషమైన సేవలు అందిస్తున్నారు.దాంతో బాబురావు అందరికీ గౌరవంగా కనిపిస్తూ ప్రత్యేకమైన ఒక స్థాయిలో ఆదర్శంగా నిలుస్తున్నాడు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ




**కరీంనగర్/సైదాపూర్,డిసెంబర్12(అక్షరం న్యూస్):** హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని మహాత్మ జ్యోతి పూలే రెసిడెన్షియల్ స్కూల్ (బాలురు),కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆకునూర్,జిల్లా పరిషత్ హై స్కూల్ వెన్కేపల్లి, జిల్లా పరిషత్ హై స్కూల్ ఆకునూరు లో పదవ తరగతి చదువుతున్న 140 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్( రిటైర్డ్ టీచర్ )ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జ్యోతి పూలే ప్రిన్సిపాల్ తాడూరి రవీందర్,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో ఉచిత ఆహారం పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 12/ అక్షరం న్యూస్ :** అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో ఉచిత ఆహారం అనే కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్ లోని పేషంట్ల యొక్క సహాయకులకు ఉచిత భోజన ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎం.ఎల్.ఎ తెల్లం వెంకట్రావు అలాగే ఏరియా హాస్పిటల్ ఆర్ఎమ్ఓ రాజశేఖర్ పాల్గొని వారి చేతుల మీదుగా ఫ్రీ ఫుడ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఫౌండేషన్ వారు ప్రతి నెల ఆహారాన్ని పేషంట్ల యొక్క సహాయకులకు ఉచితంగా అందించడం మంచి కార్యక్రమమని అభినందించారు అలాగే ఎంతోమంది పేదలు, వైద్యం కొరకు భద్రాచలానికి నలువైపుల వున్న గ్రామాలనుంచి పేషెంట్లు ఏరియా హాస్పిటల్ కి వస్తూ ఉంటారు వారికి ప్రతి నెల మంచి భోజనాన్ని అందిస్తున్నటువంటి ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. అలాగే అవసరం ఉన్న ప్రతి చోట ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని వారు సూచించారు. ఆర్ ఎం ఓ రాజశేఖర్ మాట్లాడుతూ ఫౌండేషన్ సభ్యులు కరోనా నుంచి కూడా వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సభ్యులు అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు మస్తాన్, ఉస్మాన్, ఖలీల్, ఇమామ్,,అమీర్, ,ఖాయం పాష, బాబాజీ, ఇమామ్,సాదిక్ పాషా సుధాకర్, నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమనాస్పద స్థితిలో బాలుడు మృతి



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 12 /అక్షరం న్యూస్ :** అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి చెందిన సంఘటన ఖమ్మంరూరల్ మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హెూల్ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన అక్కిపల్లి రామకృష్ణ నాకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు హేమంత్ కుమార్ (16) నగరంలోని బీసీ హాస్టల్ లో పదవ తరగతి చదువుతున్నాడు. గత రెండు రోజుల క్రితం హేమంత్ కుమార్ కు జ్వరం వచ్చిందని ఇంటికి వచ్చాడు. ఈ నెల 11న తిరిగి ఇంటి నుంచి హాస్టల్ కి వెళ్ళాడు. హాస్టల్ నుంచి కటింగ్ చేయించుకునేందుకు వచ్చిన హేమంత్ కుమార్ శవమై తేలాడు. అసలు హాస్టల్లో ఏం జరిగింది హేమంత్ మృతికిగల కారణాలు ఏంటి అనేదితెలియాల్సి ఉంది. కటింగ్ కోసం వచ్చిన హేమంత్ మృతి చెందడంతో వారిని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సొమ్మ సిల్లి పడిపోయిన హేమంత్ ను స్థానికులు 108 సహాయంతో హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు తెలిపారు.